క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రిరూరల్: పదో తరగతి పాసై, ఇంటర్ చదవాలనే విద్యార్థులు ఫస్టియర్‌లో అడ్మిషన్ కోసం tsmodelschools.com వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని, ఇంటర్ ఫస్టియర్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో 40చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదో తరగతి మార్కుల ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు సీటు కేటాయించబడునని, సీటు పొందిన విద్యార్థులకు యూనిఫార్మ్, పుస్తకాలు ఉచితంగా అందించబడునని, దూరప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఏసీ అంబులెన్స్‌లను వినియోగించాలి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్: తీవ్రమైన జబ్బులతో కానీ, అత్యవసర పరిస్థితుల్లో కానీ ఇతర ఆసుపత్రులకు రెఫరల్‌కు పంపించే సింగరేణి ఉద్యోగులకు ఏసీ సౌకర్యం ఉన్న అంబులెన్స్‌లను వినియోగించాలని హెచ్‌ఎంఎస్ నాయకులు శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రి డీవైసీఎంవో ఉషారాణికి వినతిపత్రం అందించారు. గ్లూకోజ్‌లు పెట్టి, చికిత్స కొనసాగిస్తూనే రోగులను తరలిస్తున్నందునా, ఏసీ సౌకర్యం ఉన్న అంబులెన్స్‌లనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జె.శ్రీనివాస్, వెల్ది సుదర్శన్, రామస్వామి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి వీల్‌చైర్, నగదు అందజేత

మందమర్రిరూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని జీఎం ఆఫీస్ ఏరియాకు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఇటికాల మల్లేష్‌కు శనివారం తన మిత్రులు వీల్‌చైర్, మందులు, రూ.4వేలు నగదు అంజేశారు. కార్యక్రమంలో ఎండపెల్లి సమ్మిరెడ్డి, సిరిపురపు మల్లయ్య, సుందిళ్ల రాజయ్య, ఎండీ పాష, చిలుముల శ్రీనివాస్ ఉన్నారు.

మిత్రుల కుటుంబాలకు చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

జైపూర్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996–1997సంవత్సరంలో వారంతా కలిసి చదువుకున్నారు. తమతో పాటు చదువుకున్న రసూల్‌పల్లికి చెందిన రాయలింగు ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఆ బ్యాచ్ సభ్యులు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. భైంసా మండలం చెక్‌పెల్లిలో చిన్ననాటి స్నేహితుడు రవీందర్ కుమార్తె ఇటీవల మరణించగా వారి కుటుంబానికి సైతం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గుండు తిరుపతి, మద్దుల సురేందర్‌రెడ్డి, కట్కూరి సత్యనారాయణ, సాయిబాబా, శంకర్, శ్రీనివాస్ ఉన్నారు.


పంపిణీకి సిద్ధంగా ఈవీఎంలు

ఈవీఎంల పంపిణీకి సిద్ధం

చెన్నూర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల సామగ్రి పంపిణీకి మండలంలోని కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టెంట్లు, టేబుల్లు, కుర్చీలు వేయించి ఈవీఎంలను ఆదివారం పంపిణీ చేయనున్నారు.


కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిద్ధంగా టేబుళ్లు

బీటీ నిర్మాణానికి మోక్షమెప్పుడో!

- బూర్గుపల్లి నుంచి దాంపూర్‌కు 5 కి.మీ..
- దారి లేక కాజిపల్లి మీదుగా వెళ్తున్న గిరిజనులు
- అదనంగా 6 కి.మీ ప్రయాణం
- పట్టించుకోని అధికారులు


బూర్గుపల్లి-దాంపూర్ మధ్య రోడ్డు

భీమారం: రెండు గ్రామాల మధ్య దూరభారం తగ్గించేందుకు నిర్మించాల్సిన బీటీ రోడ్డు కోసం పుష్కరకాలంగా ఎదురుచూస్తున్నా మోక్షం కలగడంలేదు. మండలంలోని గిరిజన గ్రామమైన బూర్గుపల్లి నుంచి దాంపూర్ వరకు 5 కి.మీ బీటీ నిర్మించాలని పదేళ్లకు పైగా గిరిజనులు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఐదేళ్ల క్రితం ఐటీడీఏ ద్వారా రోడ్డు నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా నిధులు మంజూరు చేయలేదు. కాగా, కల్వర్టుల నిర్మాణం కోసం దాదాపు రూ.కోటి మంజూరు చేయగా కొంత పనులు చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు.

రోడ్డు నిర్మిస్తే తగ్గనున్న దూరభారం!

బూర్గుపల్లి నుంచి గెర్రిగూడెం మీదుగా దాంపూర్ వరకు రోడ్డు నిర్మిస్తే దాంపూర్‌తోపాటు రెడ్డిపల్లి, ధర్మారం గ్రామాల ప్రజలకు దూరభారం తగ్గనుంది. రోడ్డు లేని కారణంగా బూర్గుపల్లి, కాజిపల్లి మీదుగా దాంపూర్‌కి వెళ్తున్నారు. 6 కి.మీ దూరం అదనంగా వెళ్లాల్సి వస్తోంది. అవసరం లేని చోట ప్రభుత్వం రోడ్లు నిర్మిస్తుంది తప్ప ప్రజలకు ఉపయోగపడే కీలకమైన ఈ రహదారిపై అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

బూర్గుపల్లి నుంచి దాంపూర్ వరకు నేరుగా బీటీ రోడ్డు నిర్మిస్తే ఈ ప్రాంత గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతాయి. భీమారం నుంచి కాజిపల్లి వరకు బీటీ రోడ్డు ఉండటంతో వ్యవసాయంతో పాటు గృహ నిర్మాణాలు భారీగా పెరిగాయి. అదేవిధంగా పూర్తిగా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా పెట్టుకొని జీవిస్తున్న బూర్గుపల్లి, గెర్రిగూడెం, దాంపూర్ గ్రామాల మధ్య గల రైతుల భూములకు డిమాండ్ ఉంది. మరోవైపు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది.

రోడ్డు నిర్మించాలి

బూర్గుపల్లి మీదుగా దాంపూర్ వరకు దాదాపు 5 కి.మీ దూరం రోడ్డు నిర్మించి దూరభారం తగ్గించాలి. రోడ్డు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– సింగిరెడ్డి గంగారెడ్డి, దాంపూర్

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

బూర్గుపల్లి–దాంపూర్ రోడ్డు నిర్మాణం విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు కోసం నిధుల మంజూరుకు కృషిచేస్తా.

– బుక్యా తిరుమల, జెడ్పీటీసీ, భీమారం

నర్సుల సేవలు వెలకట్టలేనివి


నర్సుకు బహుమతి అందజేస్తున్న జీఎం


నర్సింగ్ అధికారులను సన్మానిస్తూ...

నస్పూర్: వివిధ రోగాలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అన్ని వేళలా నిస్వార్థంగా సేవలందిస్తున్న నర్సుల సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆర్కే 8 డిస్పెన్సరీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జీఎం పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో కోట్ల మంది కరోనా బాధితులకు నర్సులు సేవలందించారని కొనియాడారు. అనంతరం డిస్పెన్సరీలో పనిచేస్తున్న నర్సులకు బహుమతులు అందించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీసైదా, ఎస్ఓటూ జీఎం పురుషోత్తంరెడ్డి, ఏజీఎం మురళీధర్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, డీవై సీఎంఓ పి.రమేశ్‌బాబు, అధికారులు హనుమాన్‌గౌడ్, మురళీధర్, వేదవ్యాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

పాతమంచిర్యాల: మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆరుగురు నర్సింగ్ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జి వి.మధుసూధన్ మాట్లాడుతూ.. నర్సులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ఆర్‌ఎంవో డాక్టర్ భీష్మ, ప్రొఫెసర్ వేదవ్యాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుకన్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, సభ్యులు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, రక్తనిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

జన్నారం: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జన్నారం మండలంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి తెలిపా రు. మండలంలో 54పోలింగ్ కేంద్రాల వద్ద నీడ సౌకర్యం కోసం టెంట్లు ఏర్పా టు చేశామన్నారు. కరెంట్, నీటి సౌకర్యం ఉందన్నారు. పాఠశాలలకు సెలవులు వచ్చినందునా అపరిశుభ్రంగా ఉన్న చోట అన్ని పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదుగురు ఎన్నికల సిబ్బంది నియామకం ఉంటుందని, పోలింగ్ శాంతియుత వాతా వరణంలో జరిపేందుకు 144సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఓటర్లు ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

విస్తృతంగా బీఆర్‌ఎస్ ప్రచారం


వేమనపల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


కేటీఆర్ సభకు వెళ్తున్న కార్యకర్తలు

వేమనపల్లి/భీమారం/చెన్నూర్‌రూరల్/జైపూర్: వేమనపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణుమాధవ్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చెన్నూర్‌లో నిర్వహించిన కేటీఆర్ సభకు భీమారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. చెన్నూర్ మండలంలోని నాగాపూర్, ఆస్నాద, సుందరసాల, దుగ్నెపల్లి, కిష్టంపేట గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం చెన్నూర్‌లో నిర్వహించిన కేటీఆర్ సభకు బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. జైపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు రిక్కుల మధుకర్‌రెడ్డి, బల్మూరి అరవిందర్‌రావు ఆధ్వర్యంలో చెన్నూర్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు తరలివెళ్లారు.

‘బీఆర్‌ఎస్ పాలనలోనే సంక్షేమ ఫలాలు’

జన్నారం: బీఆర్‌ఎస్ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, అనేక సంక్షేమ పథకాల ద్వారా గ్రామాలు అభివృద్ధిలోకి వచ్చాయని బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్‌నాయక్ అన్నారు. మండలంలోని కవ్వాల్, బంగారుతాండా, హాస్టల్ తాండా, కలమడుగు, జన్నారం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి సక్కుకు ఓటు వేసి, కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, నాయకులు మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, స్వదేశ్‌కుమార్, సంతోష్‌కుమార్, శ్రీనివాసగౌడ్, దినేశ్‌కుమార్, నర్సగౌడ్ పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్

కాంగ్రెస్‌తోనే మెరుగైన పాలన

- ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, వినోద్


ర్యాలీ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న పీఎస్సార్


బెల్లంపల్లి: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

నస్పూర్/బెల్లంపల్లి/మంచిర్యాలరూరల్(హాజీపూర్): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, కేంద్రంలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెబుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు మెరుగైన పాలన చేరువవుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ అన్నారు. వంశీకృష్ణను ఎంపీగా గెలిపించాలని హాజీపూర్ మండలంలోని గిరిజన గ్రామాలైన నాగారం, ర్యాలీ, చిన్నగోపాల్‌పూర్, గఢ్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం కోల్‌బెల్ట్ ప్రాంతంలోని సీసీసీ నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహం నుంచి సీసీ టౌన్ సిప్, కొత్తరోడ్, శ్రీరాంపూర్ కార్మికుని విగ్రహం నుంచి జీఎం కార్యాలయం వర కు బారీ ర్యాలీ నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి బజారు ఏరియాలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

భీమారం/కోటపల్లి/కాసిపేట/పాతమంచిర్యాల/వేమనపల్లి: ర్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటల వరకు ప్రచారానికి గడువు ఉండటంతో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆది నాయకులతో సంబంధం లేకుండా గ్రామస్థాయిలో బూత్‌ల వారీగా ప్రచారం నిర్వహించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు. ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి సైతం వారి వద్ద ఓటు వేయాల్సిందిగా ప్రచారం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేమనపల్లి మండలంలోని దస్నాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో ఎంపీటీసీ సంతోష్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాబీర్‌ఆలీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భీమారం మండలంలోని ఎలకేశ్వరం, భీమారం, లాల్‌బహదూర్‌పేట, పోలంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం తెలిపారు.

నస్పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్‌మాదిగ తెలిపారు. వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు పిలుపునిచ్చారు. వంశీకృష్ణకు మద్దతుగా ఆర్కే 7గనిపై శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు.

పాతమంచిర్యాల: ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా)జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్‌రోడ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిని తారాస్థాయికి తీసుకెళ్లిన బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) జిల్లా నాయకులు బూమయ్య, సదయ్య, కవిత, ప్రత్యూష, రమేష్, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల బైక్‌ర్యాలీ



పాతమంచిర్యాల: వంశీకృష్ణ గెలుపు లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీటాకీస్ నుంచి శ్రీరాంపూర్‌లోని సింగరేణి కాలరీస్ సంస్థ జనరల్ మేనేజర్ కార్యాలయం వరకు 2వేల బైక్‌లు, కార్లతో ర్యాలీ నిర్వహించారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి


చెన్నూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


నర్వ గ్రామంలో ప్రచారం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

నస్పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్‌ను గెలిపించాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. శ్రీరాంపూర్ ఓసీలో శనివారం ఆయన బీజేపీ అభ్యర్థి తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం.. దేశ రక్షణకు ప్రధాని మోదీకి మద్దతు పలుకాలని తెలిపారు. కార్మికుల సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో బీజేపీ జెండా ఎగరెయ్యాలే

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు స్థానిక జలాల్ పెట్రోల్ బంక్ నుంచి పట్టణ ప్రధాన రహదారుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, గర్రెపల్లి వెంకటనర్సయ్య, కేవీఎం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, పానుగంటి మధు, లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, వంశీలు పాల్గొన్నారు.


కార్మికులతో మాట్లాడుతున్న వెరబెల్లి రఘునాథ్

జైపూర్: మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూట రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గోమాసే శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మోదీ ప్రభుత్వం దేశానికి రక్షణగా నిలుస్తోందని, మళ్లీ మోదీని ప్రధానమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని బావురావుపేట, గంగారం గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం: తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసి గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సుగుణ గెలువాలని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి సుగుణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, ఇసాక్, లక్ష్మీనారాయణ, కరుణాకర్, శాకీర్, రమేశ్, ఇందయ్య, రాజన్న పాల్గొన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ దోలిబాయి, శేషురావులు, పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

‘రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీని ఓడించాలి’

బెల్లంపల్లి: బడుగుల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్నీ మారుస్తామని ప్రకటించిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలను కుదించి హక్కులు లేకుండా చేసిన బీజేపీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల్లో మట్టి కరిపించాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో 400స్థానాలు వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల రిజర్వేషన్‌లను రద్దు చేస్తామని ప్రకటించారని, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికవర్గాన్నీ కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ సింగరేణి విభాగం కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య, తిరుపతి గౌడ్, సీపీఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి, బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కెపల్లి బాపు, కాంగ్రెస్ నాయకుడు నాతరి స్వామి తదితరులు పాల్గొన్నారు.


సంఘీభావం ప్రదర్శిస్తున్న నాయకులు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ మోతిలాల్

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో వర్షభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి 16 వరకు వాతావరణ శాఖ సూచన మేరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా, రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టడంతో పాటు త్వరితగతిన ట్యాగింగ్ కలిగిన మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకొని నష్టాన్ని నివారించాలని తెలిపారు. రైతులు సందేహాల నివృత్తి వివరాల కొరకు 63039 28682 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కాసిపేటలో పోలీసుల కవాతు



కాసిపేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పోలీసులు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో కాసిపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్, కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.